పత్రికాప్రకటన కాకినాడ, నవంబర్ 2, 2018.

ఈ నెల 3వ తేదీన ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు ఒప్పంద పత్రాలు ( ఎం.ఓ.యు.) అందేజేయాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారంనాడు జాయింట్ కలక్టర్ క్యాంప్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సియంఆర్ ఆపరేషన్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ మెంబర్లు మరియు రైస్ మిల్లర్స్‌తో జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, బియ్యం సరఫరాకు సంబంధించి రైతు బజార్లు త్వరితగతిన యంఓయులు, బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని జేసి సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 276 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఈ నెల మొదటి వారంలో ఖరీఫ్‌కు సంబంధించిన ధాన్యం బహిరంగ మార్కెట్‌కు వస్తుందని కొనుగోలు ఏజెన్సీలైన డిఆర్‌డిఏ పిడి, జిల్లా సహకార శాఖాధికారి, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు , పౌరసరఫరాల కార్పొరేషన్‌కు ఒప్పంద పత్రాలు ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు, పరికరాలు సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని జేసి ఆదేశించారు. ఈ ఖరీఫ్ సీజన్ నందు క్రొత్తగా ప్రవేశపెట్టిన పంట కళ్లం వద్దకే ట్యాబ్‌లతో ధాన్యం కొనుగోలు విధానంలో సంబంధిత సిబ్బందికి మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చామని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రిజిస్టర్‌లు, ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి విస్తృత ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఇందుకు బ్యానర్లు, గోడపత్రికలు, కరపత్రాలు సంబంధిత అధికారులకు పంపించామన్నారు. రైస్ మిల్లర్లు ప్రస్తుత సీజన్‌లో కొనుగోలు చేయు ధాన్యంనకు పౌరసరఫరాల కార్పొరేషన్‌కు 4.50 లక్షలు, భారత ఆహార సంస్థకు 3.42 లక్షలు సియంఆర్ టార్కెట్‌గా నిర్ణయించినట్లు సంబంధిత శాఖ యండి నుండి ఆదేశాలు వచ్చాయని జేసి తెలిపారు. గత సీజన్ లో సియంఆర్ బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లకు ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కేటాయించరాదని జేసి ఆదేశించారు. అలాగే కేటాయించబడిన దాన్యంనకు గాను మిల్లర్లు సకాలంలో బియ్యం సరఫరా చేయాలని ఆయన తెలిపారు. మిల్లర్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు త్వరితగతిన చేయాలని పౌరసరఫరాల శాఖ డియంను జేసి ఆదేశించారు. బియ్యం నిల్వ చేయుటకు మార్కెటింగ్ శాఖ ఆధీనంలో ఉన్న గొడౌన్ల వివరాలు సమర్పించాలని మార్కెటింగ్ శాఖ ఏడి చెప్పారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డియం జయరామ్, డియస్ఓ పి.ప్రసాదరావు, మార్కెటింగ్ శాఖ ఏడి కిషోర్, రవాణా శాఖ, వాణిజ్యపన్నులు తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )